RK అగ్ని న్యూస్
The Power Of Truth
9441533080 - 8309890844
జూన్ : 11 మంగళవారం సంపుటి : 28 సంచిక : 140


2లో

## ఘనంగా నందమూరి బాలకృష్ణ జన్మదిన వేడుకలు

# ప్రధాని మోదీ ఏపీ పర్యటన ఖరారు




అగ్ని న్యూస్,విజయవాడ : ఈ నెల 12న విజయవాడ కేసరపల్లి ఐటీ పార్కు వద్ద జరిగే చంద్రబాబు ప్రమాణ స్వీకార కార్యక్రమంలో ప్రధాని మోదీ పాల్గొననున్నారు. ఇందుకోసం ఉ.8.20 గంటలకు ఢిల్లీ నుంచి బయల్దేరి ఉ.10.40 గంటలకు గన్నవరం ఎయిర్ పోర్ట్ కు చేరుకుంటారు. అక్కడి నుంచి ప్రమాణ స్వీకార ప్రాంగణానికి చేరుకుని ఉ.11 గంటల నుంచి మ.12.30 గంటల వరకు కార్యక్రమం లో పాల్గొంటారు. మ.12.45 గంటలకు విమానంలో భువనేశ్వర్ పర్యటనకు బయల్దేరి వెళ్తారని ప్రధానమంత్రి కార్యాలయ వర్గాలు తెలిపాయి.

## హోం శాఖ సహాయ మంత్రి గా
# బండి సంజయ్



అగ్ని న్యూస్, హైదరాబాద్: తెలంగాణ బీజేపీ ఫైర్ బ్రాండ్, కరింనగర్ ఎంపీ బండి సంజయ్ కు హోం శాఖ సహాయ మంత్రి పదవి కేటాయించారు. తెలంగాణ రాజకీయాల్లో ఆయన పెను సంచలనం గా గుర్తింపు పొందారు. ఇక బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డికి బొగ్గు గనుల శాఖ ,ఎపి నుండి శ్రీకాకుళం ఎంపీ రామ్మోహన్ నాయుడు కు పౌర విమానయాన శాఖ మంత్రులు గా కేటాయించారు. వీరిరువురూ క్యాబినెట్ హోదా మంత్రులుగా వ్యవహరిస్తారు.ఇక ఆంధ్ర ప్రదేశ్ లో గుంటూరు ఎంపీగా గెలిచిన పెమ్మసాని చంద్రశేఖర్ కి గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్ (సహాయ) శాఖ, అటు నరసాపురం బీజేపీ ఎంపీ శ్రీనివాస వర్మకు ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రిగా అవకాశం వచ్చింది.

# త్రిపురాంతకం ఎంపీపీ కోట్ల సుబ్బారెడ్డి రాజీనామ



అగ్ని న్యూస్, త్రిపురాంతకం : త్రిపురాంతకం మండల పరిషత్ అధ్యక్షులు కోట్ల సుబ్బారెడ్డి సోమవారం తన పదవికి రాజీనామా చేశారు. గతంలో రెండున్నర సంవత్సరాల పదవీకాలం ఒప్పందం మేరకు రాజీనామా చేసినట్లు సమాచారం. మిగిలిన కాలంలో ఎంపీపీ గా మండలానికి చెందిన ఆళ్ళ ఆంజనేయ రెడ్డి వ్యవహరిస్తారు. కాగా కోట్ల సుబ్బారెడ్డి తన రాజీనామా పత్రాన్ని జడ్పీ సీఈవోకు అందచేశారు. ఈ సమయంలో ఆయన వెంట ఆళ్ళ ఆంజనేయ రెడ్డి, రాచగొర్ల పిచ్చయ్య లు కూడా ఉన్నారు.

# విద్యుత్ షాక్ తో అన్నదమ్ములు మృతి



అగ్ని న్యూస్, గిద్దలూరు: పట్టణంలో సోమవారం విషాదం చోటుచేసుకుంది. ఓ శుభకార్యానికి ఆటోలో సప్లయర్స్ సామాన్లు తరలించి తిరిగి తీసుకు వెళుతున్న క్రమంలో పక్కనే ఉన్న విద్యుత్ నీటి మోటర్ వైర్లు ఆటోకి తాకి విద్యుత్ సరఫరా కావడంతో ఆటోలో ఉన్న అన్నదమ్ములు శీలం లోహిత్ (18) శీలం సాయి (16) అక్కడికక్కడే మృతి చెందారు. మొదట కుటుంబ సభ్యులు అన్నదమ్ములను ఓ ప్రైవేటు వైద్యశాలకు తరలించారు. కానీ అప్పటికి ఇద్దరు మృతి చెందినట్లుగా నిర్ధారించారు. ఈ ఘటనపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. అన్నదమ్ముల మృతి తో కుటుంబం లో విషాద ఛాయలు అలుముకున్నాయి.

## ఘనంగా నందమూరి బాలకృష్ణ జన్మదిన వేడుకలు

అగ్ని న్యూస్,మార్కాపురం: నట సింహం, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ జన్మదిన వేడుకలు సోమవారం టిడిపి నాయకులు అట్టహాసంగా నిర్వహించారు.మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు తాళ్లపల్లి సత్యనారాయణ పుచ్చనూతల గోపి, బాలకృష్ణ అభిమాన సంఘం నాయకులు పాల్గొన్నారు.

## కందులను కలిసిన రెవిన్యూ సర్వీస్, ఏపీ ఎన్జీవో నాయకులు



అగ్ని న్యూస్,మార్కాపురం: మార్కాపురం శాసనసభ్యులు గా విజయం సాధించిన కందుల నారాయణరెడ్డిని సోమవారం రెవిన్యూ సర్వీస్ అసోసియేషన్ కార్యదర్శి చంద్రశేఖర్, ఏపీ ఎన్జీవో కార్యదర్శి వడ్లమాని శ్రీనివాస్ తదితర ఉద్యోగులు కలసి శుభాకాంక్షలు తెలియజేశారు.ఎమ్మెల్యే గా ప్రజలకు, అధికారులకు అందుబాటులో ఉంటూ మంచి పేరు తెచ్చుకోవాలని ఆకాంక్షించారు.

## సమాజ సేవలో కందుల రోహిత్



అగ్ని న్యూస్,మార్కాపురం: టీడీపీ యువనేత కందుల రోహిత్ రెడ్డి సేవా కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు.సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్ళు అని నమ్మి నిరుపేద ప్రజలకు సేవ చేయాలనే ఉద్దేశంతో సోమవారం నందమూరి బాలకృష్ణ పుట్టినరోజు సందర్భంగా సేవా కార్యక్రమంలో పాల్గొన్నారు.మార్కాపురం పట్టణానికి చెందిన కొండమ్మ అనే నిరుపేద మహిళకు ప్రమాదవశాత్తు యాక్సిడెంట్లో కాలు విరిగి ఏ పని చేసుకోలేక ఎటువంటి జీవనాధారం లేక వచ్చే పింఛన్ మీద ఆధారపడి జీవనం సాగిస్తూ ఉంది. స్పందించిన కందుల రోహిత్ ఆర్థిక సహకారంతో కొండమ్మ కుటుంబానికి బియ్యము నిత్యవసర సరుకులు అందజేసినారు. ఈ మహోన్నతమైన సేవా కార్యక్రమానికి ఆర్థిక సహాయ సహకారాలు అందించిన కందుల రోహిత్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ ఇటువంటి నిరుపేద పేద ప్రజలకు సేవ చేయడానికి 24/7 అందుబాటులో ఉంటానని కందుల రోహిత్ తెలిపారు. ఎవరైనా పేద ప్రజలు సహాయం కావాలన్నచో 9603580633, 9952084399 నెంబర్లను సంప్రదించాలని తెలిపారు. ఈ మహోన్నతమైన సేవా కార్యక్రమంలో కందుల రోహిత్, హెూంగార్డు చెన్నుపల్లి కాశయ్య తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారులకు ఎస్ఐ ఆర్థిక సహాయం



అగ్ని న్యూస్,బేస్తవారిపేట: మండలంలోని జేబి క్రిష్ణాపురం గ్రామంలో కొద్ది రోజుల క్రితం తల్లిదండ్రులు కోల్పోయి అనాధలుగా మారిన ముగ్గురు చిన్నారులకు బేస్తవారిపేట ఎస్సై నరసింహారావు అండగా నిలిచారు.తన స్నేహితులు ఎల్వి.ఆర్ 2002-2004 ఇంటర్ బ్యాచ్ మెంట్స్ సహకారాలతో వారికి 20 వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని సోమవారం అందించారు.అలానే చిన్నారులు చదువుకునే విధంగా అన్ని ఏర్పాట్లు చేస్తామని ఎస్ఐ నరసింహారావు ఈ సందర్భంగా తెలిపారు. చిన్నారులకు ఆర్థిక సహాయాన్ని అందించిన స్వచ్ఛంద సేవ సంస్థలను ఆయన కొనియాడారు. ఈకార్యక్రమంలో పలు స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు, స్థానిక గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాద వశాత్తూ కింద పడి ప్లంబర్ మృతి



అగ్ని న్యూస్,మార్కాపురం: మండలంలోని తిప్పాయపాలెం గ్రామం సమీపంలో నూతనంగా నిర్మిస్తున్న ఒక కోల్డ్ స్టోరేజ్ నందు పని చేస్తూ ప్రమాదవశాత్తు కింద పడి పెరుమాళ్ళ నరసింహారావు అనే ప్లంబర్ మృతి చెందాడు. విషయం తెలుసుకున్న గ్రామీణ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ నాయక్ తెలిపారు.

## ఎమ్మెల్యే కందుల కు శుభాకాంక్షలు తెలిపిన జనసేన నాయకులు



అగ్ని న్యూస్,మార్కాపురం: పట్టణం నందు ఎన్డీయే కూటమి తరపున మార్కాపురం శాసన సభ్యులుగా విజయం సాధించిన సందర్భంగా కందుల నారాయణరెడ్డిని,టిడిపి మార్కాపురం పోల్ మేనేజ్మెంట్ క్లస్టర్ ఇంచార్జ్ కందుల రామిరెడ్డిలను జనసేన నాయకులు వారి స్వగృహం నందు మర్యాదపూర్వకంగా కలిసి పూలమాలలు, దుశ్శాలువాలతో శుభాకాంక్షలు తెలిపారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో జనసేన పార్టీ ప్రకాశం జిల్లా ప్రధాన కార్యదర్శి సయ్యద్ సాదిక్, మార్కాపురం పట్టణం, పొదిలి పట్టణం, మండలం, కొనకనమిట్ల మండలాల జనసేన నాయకులు, జన సైనికులు పేరూరి రమేష్, షేక్ కాశింవలి (సోను), షేక్ హుస్సేన్ నాగార్జున యాదవ్,షేక్ కాశిం, షేక్ తాజ్ హుస్సేన్, నిశనం పాపయ్య దుమ్మని చందు, షేక్ మదార్ వలి,చెన్నంశెట్టి కార్తిక్,మద్దులూరి సూర్యతేజ, కొణిజేటి మణికంఠ,అరవ వాసు,చింతగుంట్ల కొండల్, మన్నేపల్లి గోపి, దిగ్గిరాల శంకర్ రెడ్డి, రామక్రిష్ణ రెడ్డి,షేక్ బాదుల్లా, అనీల్ , షేక్ జబీర్, షేక్ బాష అశోక్, చందు, జహీర్,తోట శ్రీను,ఆకుమళ్ల గాల్లయ్య, ఆకుమళ్ల పేరయ్య, జన సైనికులు కలిసి ఎన్డీఏ కూటమి కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చి శుభాకాంక్షలు తెలియజేసినారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :
అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

## ద్దలూరులో ఘరానా మోసం



అగ్ని న్యూస్,గిద్దలూరు: పట్టణంలోని ఓ ఏటియం కు మినీ స్టేట్మెంట్ చూసేందుకు వచ్చిన వృద్ధులను ఓ కేటుగాడు అదును చూసుకొని మోసగించాడు. మినీ స్టేట్మెంట్ చూస్తానంటూ వృద్ధుల నుంచి ఏటీఎం పిన్ కోడ్ నంబర్ తెలుసుకున్న మోసగాడు ఏటీఎం కార్డులను మార్చి 34,500 నగదు డ్రా చేశాడు. మోసపోయామని గ్రహించిన వృద్ధులు స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

## నీట్ లో ప్రతిభ చాటిన విద్యార్థినికి సన్మానం



అగ్ని న్యూస్,కంభం:మండలంలో విద్యారంగంలో విజయ కేతనాన్ని ఎగంసిన ఆల్ఫా స్కూల్ విద్యార్థిని కరీముల్లా ప్రీతి నీట్ 2024 వ సంవత్సరంలో 700/ 720 మార్కులు సాధించింది. పాఠశాల పూర్వపు విద్యార్థిని కరిముల్లా ప్రీతి ఎల్కేజీ నుండి టెన్త్ క్లాస్ వరకు ఆల్ఫా స్కూల్లోనే విద్యనభ్యసించి ఇంతటి ఘన విజయాన్ని సాధించిన సందర్భంగా విద్యార్థినికి ప్రిన్సిపాల్ రితీష్ నాయర్ అధ్యాపక బృందం సత్కరించారు. ఈ సందర్భంగా పట్టణంలోని ఆల్ఫా హై స్కూల్ నందు నాణ్యమైన విద్య బోధన అందించబడునని ఆల్ఫా స్కూలు విద్యా రంగంలో ఎప్పుడు ముందుగా ఉంటుందని పలువురు ప్రశంసలు అందించారు.

## వైభవంగా నిదానంపాటి శ్రీ లక్ష్మి అమ్మవారి తిరునాళ్ల



అగ్ని న్యూస్,తర్లుపాడు: గ్రామం లో శ్రీ బాలాంజనేయ స్వామి ఆలయం లో వెలసిన శ్రీ లక్ష్మీ అమ్మ వారి తిరునాళ్ల సోమవారం వైభవంగా జరిగింది. అందులో భాగంగా అమ్మవారి చిత్ర పటంతో తర్లుపాడు ప్రధాన విధుల్లో భక్తి పాటలతో మేళ తాళాలతో చిన్నారుల కోలాటనతో అమ్మవారి వేష ధారణతో గ్రామోత్సవం నిర్వహించారు.

## ఘనంగా నందమూరి బాలకృష్ణ జన్మదిన వేడుకలు



అగ్ని న్యూస్,తర్లుపాడు: మండల కేంద్రం తర్లుపాడు బస్టాండ్ సెంటర్ లో తర్లుపాడు టిడిపి నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణి చేశారు. ఈ కార్యక్రమం లో టిడిపి నాయకులు గౌతుకట్ల సుబ్బయ్య, ఈర్ల పెద్ద కాశయ్య, షేక్ ఖాసీంవలి, గోసు నరసింహ,గాలి రంగారెడ్డి,గోసు వెంకటేశ్వర్లు,కుందూరు చిన్నకాశీరెడ్డి, దాసు,ఈర్ల శ్రీనివాసులు, షేక్ అఫ్రోజ్, టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## ఘనంగా బాలకృష్ణ జన్మదిన వేడుకలు



అగ్ని న్యూస్, మార్కాపురం: ప్రముఖ తెలుగు సినీ నటులు, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ జన్మదిన వేడుకలు సోమవారం మార్కాపురం పట్టణంలో ఘనంగా నిర్వహించారు. టిడిపి మార్కాపురం నియోజకవర్గ క్లస్టర్ పోల్ మేనేజ్మెంట్ ఇంచార్జి కందుల రామిరెడ్డి, ఆయన తనయుడు కందుల రోహిత్ రెడ్డి ల ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి బాలకృష్ణకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కందుల రామిరెడ్డి మాట్లాడుతూ తెలుగు సినీ వినీలాకాశంలో నందమూరి కుటుంబం ఎంతో గొప్ప పేరు సాధించింది అన్నారు. బాలకృష్ణ సినీ రంగంలోనూ రాజకీయ రంగంలో రాణిస్తూ ప్రజల ఆదరాభిమానాలు చూరగొన్నారని అన్నారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు గఫార్, ఖాన్ పాల్గొన్నారు.

పంతులు
మెస్
ఆర్టిసి బస్టాండ్ దగ్గర,
మార్కాపురం

అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy



# మరో 3 కోట్ల గృహాల నిర్మాణానికి కేబినెట్ ఆమోదం

అగ్ని ప్రతినిధి,న్యూఢిల్లీ:ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ సారథ్యంలోని కొత్త ప్రభుత్వం (3.0) తొలి క్యాబినెట్ సమావేశంలో సంచలన నిర్ణయం తీసుకుంది. ప్రధాన మంత్రి ఆవాస్ యోజన కింద పేదలకు మరో 3 కోట్ల ఇళ్ల నిర్మాణానికి సాయం అందించేందుకు కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ప్రధానిగా మోదీ బాధ్యతలు స్వీకరించిన తర్వాత తొలి మంత్రి వర్గం సమావేశం 7 లోక్‌కల్యాణ్ మార్గ్ లోని ప్రధానమంత్రి నివాసంలో సోమవారం సాయంత్రం 5 గంటలకు జరిగింది. మోదీమంత్రివర్గ సహచరులు ఈసమావేశానికి హాజరయ్యారు.అమిత్ షా,రాజ్‌నాథ్ సింగ్, జేపీ నడ్డా,నిర్మలా సీతారామన్, జ్యోతిరాదిత్య సింధియా, మనోహర్ లాల్ ఖట్టార్, కిరణ్ రిజిజు,చిరాగ్ పాశ్వాన్, గిరిరాజ్ సింగ్, మన్సుఖ్ మాండవీయ, హర్దీప్ సింగ్ పురి తదితరులు పాల్గొన్నారు. కాగా, గ్రామీణ, అర్బన్ ప్రాంతాల్లో అర్హులైన పేదల గృహావసరాలను దృష్టిలో ఉంచుకుని అదనంగా మరో 3 కోట్ల గృహనిర్మాణాలకు అవసరమైన సాయం అందించాలని మంత్రివర్గ సమావేశంలో కీలక నిర్ణయం తీసుకున్నారు.గత పదేళ్లలోఅర్హులైన పేదలకు 4.21 కోట్ల గృహ నిర్మాణాలు పూర్తయ్యాయి. పీఎంఏవై కింద నిర్మాణం జరిగే గృహాలకు టాయిలెట్లు, ఎల్పీజీ కనెక్షన్, విద్యుత్ కనెక్షన్, టాప్ కనెక్షన్ సహా ఇతర మౌలిక వసతులు కల్పిస్తారు.



# కందుల కు శుభాకాంక్షలు వెల్లువ

## - కిటకిటలాడుతున్న కందుల గృహం





అగ్ని న్యూస్, మార్కాపురం:మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి కి ప్రజలుశుభాకాంక్షలు చెబుతున్నారు. సోమవారం వందలాది మంది కార్యకర్తలు, అభిమానులు మార్కాపురం పట్టణంలోని కందుల స్వగృహానికి వచ్చి పూలమాలలతో ఘనంగా సన్మానించారు.దశాబ్ద కాలం తర్వాత మార్కాపురం ఎమ్మెల్యేగా కందుల నారాయణరెడ్డి మంచి మెజార్టీతో విజయం సాధించడం పట్ల ప్రజలు, అభిమానులు హర్షాతిరేకాలు వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా స్వీట్లు పంచి కందులకు శుభాకాంక్షలు తెలిపారు. దరిమడుగు గ్రామం నుంచి మండల పార్టీ అధ్యక్షులు జవ్వాజి రామాంజులరెడ్డి ఆధ్వర్యంలో పెద్ద సంఖ్యలో పార్టీ నాయకులు,కార్యకర్తలు కందులకు శుభాకాంక్షలు తెలిపారు. పలు శాఖల అధికారులు,పోలీసులు ప్రజలు కందులకు శుభాకాంక్షలు తెలిపిన వారిలో ఉన్నారు.













ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :
అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy


08596 - 223005
8790373006
బాలాజి ఇన్ లాడ్జి
A.C. Dining Hall
మార్కాపురం, ప్రకాశంజిల్లా
BALAJI INN LODGE
శశాంక్ ENT హాస్పిటల్
BALAJI INN
A.C DINING HALL


V GROW
DEVELOPERS
సిరి క్షేత్రం
తక్కువ పెట్టుబడి.. ఎక్కువ భూమి..
అత్యధిక ఆదాయం...
60 ఎకరాల విస్తీర్ణంలో
గజం కేవలం
746/-
రూపాయిలు మాత్రమే
మార్కాపురం మునిసిపాలిటి కి మరియు తర్లుపాడు మండల
కేంద్రానికి చేరువలో ఉన్న ఏకైక ఎర్ర చందనం ఫార్మ్ ల్యాండ్ వెంచర్
మరింత సమాచారం కొరకు సంప్రదించండి
+91 9111 822 822
30 అడుగుల రోడ్లతో, మెరుగైన సదుపాయాలతో, రెండు వైపులా హైవేని
కనెక్ట్ చేసే ఆర్ & బి రోడ్లను కలిగిన ఏకైక ఎర్ర చందనం ఫార్మ్ ల్యాండ్ వెంచర్.
కంపెని డైరెక్టర్స్: మేడం సత్యనారాయణ,
దొంతిరెడ్డి వెంకటరెడ్డి, జవ్వాజి సాయికృష్ణ




Printed, Published & Owned by K.V.RAMANA RAO, APTEL 0548/01/1997 SV Printers - Markapur.(K.Rama Krishna- 9441533080/ 8309890844)